TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 56 | శుక్రవారం 11-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

- ముంబయిలో అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు... హాజరైన అమిత్ షా
- గత రాత్రి తుదిశ్వాస విడిచిన రతన్ టాటా యావత్ దేశం విచారానికి గురైన వైనం
- ఎన్సీపీఏ నుంచి వర్లి శ్మశానవాటిక వరకు ఘనంగా అంతిమయాత్ర
- ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు
- ఆయనతో తన సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్న ఏపీ సీఎం డబ్బు సంపాదించడమే కాకుండా, ఆ డబ్బును ప్రజలకు ఖర్చు చేశారని వెల్లడి



# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

ముంబై: ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులు అర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఎన్ సిపిఏ లాన్స్ కు చేరుకున్నారు. రతన్ టాటా తన 86 వ ఏట మృతి చెందారు. చనిపోవడానికి ముందు ఆయన ముంబై లోని ఓ ఆసుపత్రి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియూ) లో చికిత్స పొందారు. రతన్ టాటా ఓ అసాధారణ వ్యక్తి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని మోడీ తన ఎక్స్ పోస్ట్ లో ఆయన ఓ 'దార్శనికుడు'(%ఎఱంఱశీఅaతీఏ%) అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా రతన్ టాటాకు తమ సంతాపం ప్రకటించారు. కాగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10న(గురువారం) రాష్ట్ర సంతాప దినంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు జరుగుతాయని , ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని సగం అవతనం చేస్తారని ప్రకటించారు. భారతదేశ వ్యాపార, పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చివేసిన ప్రముఖుల్లో రతన్ టాటా ఒకరు. అందుకే రతన్ టాటా మృతితో యావత్ దేశం విచారంలో మునిగిపోయింది. ఆయన అంత్యక్రియలు ఈ



సాయంత్రం ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో సకల ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. మహారాష్ట్ర పోలీసులు తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అంత్యక్రియలకు కేంద్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు రతన్ టాటాకు కడసారి నివాళులు అర్పించారు. ముంబయిలోని

మిగతా 2లో

# పరువు నష్టం కేసులో మంత్రి కొండా సురేఖకు నోటీసులు



నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు నోటీసులు జారీ చేసింది. హీరో అక్కినేని నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ పరువునష్టం పిటీషన్‌పై గురువారం విచారణ జరిగింది. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున పరువు నష్టం కేసు వేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిగిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. ఈనెల 8వ తేదీన పిటిషన్‌దారుడు నాగార్జున, సాక్షిగా ఉన్న సుప్రియల స్టేట్మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.కాగా ఈ నెల 23వ తేదీన మంత్రి కొండా సురేఖకు సంబంధించిన న్యాయవాదులు నోటీసులకు సంబంధించి సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. సమాధానంకు సంబంధించి కోర్టు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందితే ఆ తర్వాత విచారణ చేపడుతుంది. లేదంటే మంత్రి కొండా సురేఖ కోర్టుకు వచ్చి తన స్టేట్ మెంట్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించిన అంశంలో మూడో సాక్షిగా వెంకటేశ్వర్లను ఉంచుకోవడం జరి గింది. గురువారం జరిగిన విచారణలో కేవలం సుప్రియ సాక్షి వరకూ చాలంటూ మిగతా వాదనలు కోర్టు పూర్తి స్థాయిలో వినింది. అనంతరం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది.

రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. తనను సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ పార్టీ వారు ట్రోల్ చేస్తున్నారంటూ మంత్రి కొండా సురేఖ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. కెటిఆర్‌ను విమర్శించే క్రమంలో


# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిర్బంధాలతో నడుస్తోంది

-మంద కృష్ణ మాదిగ

-మాదిగలను నమ్మించేందుకు సీఎం ఎన్నో ప్రకటనలు చేస్తున్నారని విమర్శ

-సీఎం ప్రకటనలను నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్య

-సీఎం అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయిందని మండిపాటు



బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు... ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదిగలను నమ్మించేందుకు ముఖ్యమంత్రి ఎన్నో ప్రకటనలు చేస్తున్నారని, కానీ వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండానే 11 వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు భర్తీ చేశారన్నారు.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణను వర్తింపజేస్తామని చెప్పిన సీఎం... అమలు చేయకుండానే పోస్టులను భర్తీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయిందన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు వర్గీకరణను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వర్గీకరణ తర్వాతే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రూప్ 4 ఫలితాలు ఇప్పటికే 16 నెలలు ఆగిపోయాయని, వర్గీకరణ జరిగే వరకు మరో రెండు నెలలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా

-నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్

-తన ప్రతిష్టను దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యానించారని పిటిషన్

-సాక్షులుగా బాల్క సుమన్, దాసోజు శ్రవణ్ తదితరుల పేర్లు



**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫున ఆయన న్యాయవాది ఉమామహేశ్వరరావు నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యానించారని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.మంత్రి కొండా సురేఖ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ నాగార్జునపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య, సమంత విడాకులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే నాగార్జున పరువునష్టం దావా వేశారు. తాజాగా మంత్రి కేటీఆర్ కూడా పరువునష్టం దావా వేశారుబీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశారు. ఇటీవల ఆయనపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ కేటీఆర్ ఇప్పటికే లీగల్ నోటీస్ ను మంత్రికి పంపారు.అయితే ఆమె నుంచి ఆ నోటీస్ కు ఎటువంటి స్పందన లేకపోవడంతో ఇక న్యాయ పోరాటానికి దిగారు కేటీఆర్.. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తరపు న్యాయవాది ఉమామహేశ్వర రావు ఇందుకు సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ ను కేటీఆర్ సాక్షులుగా పేర్కొన్నారు. ఇక ఈ పిటిషన్ పై విచారణకు కోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు..

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం... ఏపీ, తెలంగాణకు ఎంతంటే...!

-ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం

-ఏపీకి రూ.7,211 కోట్లు...

తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదల

-అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962 కోట్లు

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ.89,086.50 కోట్లు కాకుండా... ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో




రూ.7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ.3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ.31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ.11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ.13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ.10,737 కోట్లు, ఒడిశాకు రూ.8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.

# స్కూల్ శిబిరంపై ఇజ్రాయెల్ దాడి.. 27 మంది మృతి



కొట్టుమిట్టాడుతోన్న గాజాస్ట్రిప్‌పై మరోసారి ఇజ్రాయెల్ భీకర దాడి జరిగింది. ఇక్కడి స్కూల్‌లో వెలిసిన నిర్వాసితుల శిబిరంపై ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో 27 మంది చనిపోయ్యారు. పలువురు గాయపడ్డారు. ఈ విషయాన్ని పాలస్తీనియా వైద్య అధికారులు గురువారం తెలిపారు. డీర్ అల్ బలా ప్రాంతంలో జరిగిన దాడిలో జనం శరీర భాగాలు ముక్కలైనట్లు ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది తెలిపింది. తరచూ జరుగుతోన్న దాడుల నుంచి తప్పించుకునేందుకు స్కూళ్లో బాధితులు తలదాచుకుంటుండగా దాడి జరిగింది. అయితే పౌరుల మధ్య మిలిటెంట్లు ఉంటున్నారనే సమాచారం అందడంతోనే తాము దాడికి దిగినట్లు ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తరువాత తెలిపాయి.అయితే దీనికి సంబంధించి ఎటువంటి వివరాలు వెల్లడించలేదు. ఓ వైపు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లపై దాడులు జరుపుతూనే, మరో వైపు ఇరాన్ స్థావరాలను దెబ్బతీసేందుకు ఇజ్రాయెల్ వ్యూహరచన చేసుకుంటోంది. వీటి గురించి ప్రపంచం దృష్టి సారించడకుండా ఉండేందుకు గాజాపై ఇటీవలి రోజులలో దాడులను ముమ్మరం చేసింది. తమకు మిలిటెంట్ల స్థావరాల గురించి తెలియగానే దాడులు చేస్తూనే ఉంటామని, అవి ప్రజా ఉపయుక్త కేంద్రాలా ? మరోటా అనేది తమకు అవసరం లేదని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది.

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

ఎన్సీపీఏ నుంచి వర్లి శ్మశాన వాటిక వరకు ఈ సాయంత్రం ఆయన అంతిమయాత్ర ఘనంగా సాగింది. దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు ముగిశాయి. ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది. మహారాష్ట్ర సర్కార్ అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరపున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. జన జీవనంలో ఇక్కడ అంకురించి , ఎక్కడో ఎదిగి.. ఇక్కడే మహా వృక్షంగా సేవలందించారు. భరత జాతికి ఆజన్మాంతం అంకితమయ్యారు. బ్రిటీష్ కాలంలో 28 డిసెంబర్ 1937న, బొంబాయిలో ఒక పార్సీ జొరాస్ట్రియన్ కుటుంబంలో రతన్ టాటా జన్మించారు. అతను నావల్ టాటా, సూని టాటా తనయుడు. 1948లో, టాటాకు 10 వయస్సులో అతని తల్లిదండ్రులు విడిపోయారు. ఈ స్థితిలో రతన్ టాటాను నాయనమ్మ నవాజ్ బాయి పెంచారు. టాటా 8వ తరగతి వరకు ముంబైలోని క్యాంపియన్ స్కూల్‌లో చదివారు. అతను ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్, సిమ్లాలోని బిషప్ కాటన్ స్కూల్, న్యూయార్క్ నగరంలోని రివర్ డేల్ కంట్రీ స్కూల్‌లో తన చదువును కొనసాగించారు. 1955లో పట్టభద్రుడయ్యారు. టాటా కార్నెల్ విశ్వవిద్యాలయంలో చేరాడు, దాని నుంచ అతను 1959లో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. కార్నెల్‌లో ఉన్నప్పుడు, టాటా ఆల్ఫా సిగ్మా ఫై ఫ్రాటెర్నిటీలో సభ్యుడయ్యాడు. 2008లో, టాటా కార్నెల్‌కు ఈ సంస్థ 50 మిలియన్ డాలర్ల బహుమతిగా ఇచ్చింది, విశ్వవిద్యాలయ చరిత్రలో అతిపెద్ద అంతర్జాతీయ దాతగా అవతరించింది.

భారతదేశ పారిశ్రామికవేత్త, దాత, టాటా సన్స్ కు పూర్వపు ఛైర్మన్. అతను 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూపునకు ఛైర్మన్ గా ఉన్నారు. తరువాత అక్టోబరు 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు టాటా గ్రూపునకు ఇంటెరిమ్ ఛైర్మన్ గా ఉన్నారు. టాటా ఛారిటబుల్ ట్రస్టులకు అధిపతిగా కొనసాగారు, భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలు పద్మవిభూషణ్ (2008), పద్మభూషణ్ (2000) లను అందుకున్నారు. %ళి5రి% అతను వ్యాపారంలో విలువలు, దాతృత్వానికి గుర్తింపు పొందారు. టాటా గ్రూపు వ్యవస్థాపకుడు జమ్‌షెడ్జీ టాటా కు మునిమనుమడు ఈ రతన్ టాటా . అతను అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా కార్నెల్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ల పూర్వ విద్యార్థి. %ళి8రి% అతను 1961లో టాటా స్టీల్ షాప్ ఫ్లోర్‌లో పనిచేసేటప్పుడు తన కంపెనీలో చేరారు, 1991లో జె.ఆర్.డి టాటా పదవీ విరమణ చేసిన తరువాత అతనికి వారసునిగా భాద్యతలు చేపట్టారు. అతను టాటాను ఎక్కువగా భారత -కేంద్రీకృత సమూహం నుంచి ప్రపంచ వ్యాపారంగా మార్చే ప్రయత్నంలో అమెరికన్ టీ కంపెనీ టెట్లీని సంపాదించడానికి టాటా టీ, జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను సొంతం చేసుకోవడానికి టాటా మోటార్స్, టాటా స్టీల్ ఐరోపా (కోరస్)ను సంపాదించడానికి టాటా స్టీల్ ను పొందారు. ఆయన బాధ్యతలు స్వీకరించే నాటికి 10 వేలకోట్ల టర్నోవర్‌గా ఉన్న టాటా గ్రూప్ ఆదాయం, ఆయన పదవీ విరమణ చేసిన 2013 డిసెంబర్ నాటికి 83,500 కోట్ల టర్నోవరకు చేరుకుంది. గుండు సూది నుంచి నానో కారు వరకూ సామాన్యులకు తన ఉత్పత్తులు అందించారు. విమానయానం సదుపాయాన్ని కల్పించారు. విమానం ఎక్కాలంటే.. కోటీశ్వరులకే ఛాన్స్ .. కానీ ఈ రోజు సామాన్యుడు సైతం విమానం ఎక్కి చక్కర్లు కొట్టే స్థితికి తన వ్యాపారాన్ని పెంచారు. .జేఆర్డీ టాటాకు 75 ఏళ్లు వచ్చినప్పుడు, ఆయన వారసుడు ఎవరు? అని విపరీతంగా చర్చ జరిగింది. "నాని పలి▯వాలా, రుసీ మోదీ, షారుఖ్ సబ్వాలా, హెచ్ఎన్ సేథ్నాలలో ఒకరు ఆయన వారసులు అవుతారని అనుకున్నారు. రతన్ టాటా కూడా పాల్కివాలా, రుసీ మోదీలు ఇద్దరూ ప్రధాన అభ్యర్థులుగా భావించారు" అని టాటా బయోగ్రాఫర్ కేఎం లాలా రాశారు. 86 ఏళ్ల వయసులో 1991లో జేఆర్డీ టాటా చైర్మన్ పదవి నుంచి దిగిపోయినప్పుడు, కంపెనీ వారసత్వ బాధ్యతలు రతన్ టాటాకు అప్పజెప్పారు. టాటా స్నేహితుడు నుస్లీ వాడియా, ఆయన అసిస్టెంట్ షారుఖ్ సబ్వాలాలు రతన్ టాటా పేరును సమర్థించారు. 1991లో టాటా గ్రూప్ చైర్మన్‌గా రతన్ టాటా బాధ్యతలు చేపట్టినప్పుడు, దర్బారి సేత్, రుసీ మోదీ, అజిత్ కేర్కర్‌లను ఎలా బలహీనపర్చాలన్నది ఆయన ముందున్న సవాలు. ప్రధాన కార్యాలయం నుంచి ఎలాంటి జోక్యం లేకుండా ఇప్పటికీ ఈ ముగ్గురు టాటా కంపెనీల్లో పనిచేస్తున్నారు.

సంపన్న కుటుంబంలో పుట్టినా అమెరికాలో సామాన్య జీవితం గడిపారు రతన్ టాటా. కొంత కాలం లాస్ ఏంజల్స్‌లోని జోన్స్ అండ్ ఎమెన్స్‌లో పనిచేశారు. ప్రముఖ కంప్యూటర్ సంస్థ ఐబీఎంలో ఉద్యోగం వచ్చినా చేరలేదు. తన తాత జేఈర్డీ టాటా సలహా మేరకు భారత్ వచ్చేశారు. అప్పటికే రతన్ తండ్రి నావల్ %-% టాటా గ్రూప్ డిప్యూట్ ఛైర్మన్‌గా ఉన్నారు. కానీ రతన్ టాటా అట్టడుగు స్థాయి నుంచే టాటా గ్రూప్‌లోకి ప్రవేశించారు. 1962లో జంషెడ్‌పూర్‌లోని టాటా స్టీల్ ఫ్యాక్టరీ ఉత్పత్తి విభాగంలో సాధారణ ఉద్యోగిగా చేరారు. అలా 9 ఏళ్లపాటు స్టీల్ ఫ్యాక్టరీలోని వివిధ విభాగాల్లో నలిగిన రతన్ టాటాకు, 1971లో తొలిసారి నాయకత్వ సవాల్ ఎదురైంది. నష్టాల్లో ఉన్న నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్-నెల్కో డైరక్టర్‌గా బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. దాన్ని లాభాల్లోకి తేవడానికి ఆయన సర్వశక్తులూ ఒడ్డారు. అప్పటికే నెల్కోలో ఉన్న సీనియర్ల అనుమానాలను పటాపంచలు చేస్తూ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వ్యాపారాన్ని విస్తృతం చేసి తన వ్యాపార దీక్షాదక్షతను చాటుకున్నారు. మనవడి కార్యదక్షతకు అబ్బురపడిన జేఆర్డీ టాటా 1977లో నష్టాల్లో నడుస్తున్న ఎంప్రెస్ మిల్స్‌ను చక్కదిద్దే బాధ్యతలను రతన్కు అప్పగించారు. 1991లో టాటా ఇండస్ట్రీస్ ఛైర్మన్‌గా వైదొలిగిన జేఆర్డీ టాటా మనవడైన రతన్ టాటా చేతికి వ్యాపార సామ్రాజ్యాన్ని అప్పగించారు. సాధారణ కార్మికుడిలా బ్లూ ఓవరాల్ ధరించి కెరీర్ ప్రారంభించారు. 1962లో రతన్ టాటా జంషెడ్‌పూర్‌లోని టాటా స్టీల్ సంస్థలో పనిచేయడం ప్రారంభించారు. "రతన్ జెంషెడ్‌పూర్‌లో ఆరేళ్లు ఉన్నారు. మొదట్లో ఆయన ఒక షాప్‌ఫ్లోర్ కార్మికుడిలా బ్లూ ఓవరాల్ ధరించి అప్రెంటిస్‌షిప్ చేశారు. ఆ తర్వాత ఆయన్ను ప్రాజెక్ట్ మేనేజర్‌గా చేశారు" అని గిరీష్ కుమార్ తన పుస్తకంలో రాశారు. ఆ తర్వాత ఆయన మేనేజింగ్ డైరెక్టర్ ఎస్కే నానావతికి స్పెషల్ అసిస్టెంట్ అయ్యారు. ఆయన చాలా కష్టపడి పనిచేసే వ్యక్తి అన్న విషయం ముంబయి వరకూ చేరింది. దీంతో జేఆర్డీ టాటా ఆయన్ను ముంబయికి పిలిపించారు. ఆ తర్వాత రతన్ ఆస్ట్రేలియాలో ఏడాది పాటు పనిచేశారు. రతన్ టాటాకు సెంట్రల్ మిల్, నెల్కో లాంటి నష్టాల్లో ఉన్న కంపెనీలను గాడినపెట్టే బాధ్యతలను అప్పగించారు జేఆర్డీ. రతన్ టాటా నేతృత్వంలో మూడేళ్లలోనే నెల్కో దశ మారిపోయింది. అది లాభాలు ఆర్జించడం మొదలుపెట్టింది. 1981లో రతన్ టాటాను ఇండస్ట్రీస్‌కు చీఫ్‌గా జేఆర్టీ నియమించారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా సంస్థను భారీగా విస్తరించారు. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. క్యాపిటల్ మార్కెట్‌కు ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునే వ్యూహాత్మక ప్రణాళికలు వేశారు. గ్రూప్‌నకు అప్పటిదాకా పరిచయంలేని కొత్త కొత్త వ్యాపారాల్లోకి అడుగు పెట్టారు. టెలీకమ్యూనికేషన్స్, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సేవా రంగాల్లోకి అడుగు పెట్టారు. భవిష్యత్ వ్యాపారాన్ని ముందే పసిగట్టగల నేర్పున్న రతన్ టాటా, వివిధ రంగాల్లో కంపెనీలు ప్రారంభించారు. అది టాటాగ్రూప్ ప్రస్థానాన్నే పూర్తిగా మార్చేసింది. 2004లో పబ్లిక్ ఇష్యూకి తెచ్చిన టీసీఎస్ దేశ, విదేశాల్లో సేవలందించే సాఫ్ట్‌వేర్ దిగ్గజంగా రాణిస్తోంది.

అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా ఎనలేని కృషి చేశారు. ఆంగ్లో-డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కూడా కొనుగోలు చేశారు. ఆ తర్వాత దాన్ని విలాసవంతమైన కార్ల తయారీకి బ్రాండ్‌గా మార్చేశారు. టాటా మోటార్స్ రూపొందించిన టాటా ఇండికా కార్ ప్యాసింజర్ వెహికల్స్‌లో పెద్ద చరిత్రనే సృష్టించింది. సంపన్నులే కాదు, సామాన్యులు కూడా కార్లో ఎందుకు వెళ్లకూడదనే ప్రశ్నకు సమాధానమే నానో కార్. కేవలం లక్ష రూపాయలకే కారు అందిస్తామని రతన్ టాటా ప్రకటించగానే, ఆయన్ను అందరూ వ్యతిరేకించారు. కానీ అన్నమాట ప్రకారం నానో కారును మార్కెట్‌లోకి తెచ్చి, పేదవాడి చేతికి కారు స్టీరింగ్ అప్పగించారు రతన్ టాటా. ఇక రతన్ టాటా టోకేవర్ చేసిన మరో బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీ కూడా మార్కెట్‌లో అగ్రగామిగా నిలిచిపోయింది. ఇక అంకుర సంస్థల్ని ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. వ్యక్తిగత హోదాలో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటి 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు రతన్. రక్షణ, విమానయాన రంగంలో టాటా గ్రూప్ దేశంలో అగ్రగామిగా వెలుగొందడంలోనూ రతన్ టాటా ఎనలేని కృషిచేశారు. విమానయాన రంగంలో విడిభాగాల తయారీలో టాటా సంస్థ ప్రపంచ సరఫరాదారుగా ఎదగడంలో రతన్ ముఖ్యపాత్ర పోషించారు. రక్షణ ఉత్పత్తులకు సంబంధించి రక్షణ మంత్రిత్వశాఖకు నమ్మకమైన భాగస్వామిగా టాటా డిఫెన్స్‌ను తీర్చిదిద్దారు. ప్రధాని మోదీ ఇచ్చిన భారత్‌లో తయారీ నినాదాన్ని గట్టిగా సమర్థించిన రతన్ టాటా యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు, రవాణా విమానాలు, ఆయుధ వ్యవస్థలు, మానవ రహిత వ్యవస్థల తయారీని టాటా గ్రూప్ నుంచి పెద్దఎత్తున చేపట్టారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏరోఇంజిన్, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పారు. లక్షల కోట్లు విలువైన సంస్థగా 'టాటా ఏ అండ్ డీ'ని తీర్చిదిద్దారు. మరోవైపు టాటాలకు సొంత విమానయాన సంస్థ ఉండాలన్న చిరకాల కోరికను సైతం రతన్ టాటా సాకారం చేశారు. తమచేతి నుంచి చేజారిన ఎయిరిండియాను ఇటీవల తిరిగి ఆయన సొంతం చేసుకున్నారు. కొత్త తరాన్ని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండే రతన్ టాటా తొలిసారి టాటా కుటుంబంలో కాకుండా బయటి వ్యక్తికి సారథ్య బాధ్యతలు అప్పగించారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగారు. తన వారసుడిగా సైరస్ మిస్త్రీని ప్రకటించారు. అయితే మిస్త్రీపై పలు ఆరోపణలు రావడం వల్ల 2016 అక్టోబరు 24న మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ %-% టాటా గ్రూప్ తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12న నటరాజన్ చంద్రశేఖరన్‌ను టాటాసన్స్ ఛైర్మన్‌గా నియమించారు. పదవీ విరమణ తర్వాత కూడా రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతూ, కంపెనీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. రతన్ టాటా ఆ జన్మాంతం 'దేశమే ముందు' అనే సిద్ధాంతాన్ని ఆచరించారు. దేశ పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో ఎప్పుడూ ముందుండేవారు. అత్యంత నిరాడంబర జీవితాన్ని ఆయన గడిపారు. ముంబయిలోని చిన్న ఇంట్లో నివసించారు. పెళ్లికూడా చేసుకోలేదు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ప్రేమలో పడిన రతన్ టాటా పెళ్లి మాత్రం చేసుకోలేకపోయారు. రతన్ ప్రేమించిన అమ్మాయి తల్లిదండ్రులు ఆ సమయంలో భారత్-చైనా యుద్ధం జరుగుతోందంటూ ఆమెను భారత్ పంపేందుకు నిరాకరించారు. దీనితో ఆయన జీవితాంతం పెళ్లి చేసుకోకుండానే ఉండిపోయారు. టాటా గ్రూప్ బాధ్యతల్లో నిమగ్నమయ్యాక ఇక ఆయన పెళ్లి గురించి ఆలోచించలేదు. టాటా గ్రూప్ విస్తరణకే తన జీవితాన్ని అంకితం చేశారు. పారిశ్రామిక మేరు నగధీరుడుగా చెప్పుకునే రతన్ టాటాను కేంద్ర ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్‌తో ఘనంగా సత్కరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు నవరత్న బిరుదు ఇచ్చింది. లెక్కలేనన్ని దేశ, విదేశీ విద్యాలయాలు, సంస్థలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు అందించి, తమ గౌరవాన్ని పెంచుకున్నాయి. 2007 ఫిబ్రవరిలో బెంగళూరు వేదికగా ఎయిరో ఇండియా షో జరిగింది. ఈ షోలో అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ కూడా పాల్గొని తన ఎఫ్-16 యుద్ధ విమానాన్ని ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఎఫ్-16ను నడపాలంటూ సంస్థ ఆహ్వానించడంతో రతన్ టాటా తొలిసారిగా యుద్ధ విమానాన్ని నడిపారు. అనుభవజ్ఞుడైన అమెరికా పైలట్ మార్గదర్శకత్వంలో కోపైలట్ రతన్ టాటా ఎఫ్-16లో గాల్లో దూసుకుపోయారు. దాదాపు అరగంట పాటు పూర్తిస్థాయిలో పైలట్‌గా విమానాన్ని నియంత్రిస్తూ ఎంజాయ్ చేశారు.

యుద్ధ విమానం నడపడం ఒళ్లు గగుర్పొడిచే అనుభవం అని ఆయన ఆ తరువాత మీడియాకు తెలిపారు. "గగనతనంలో విహరిస్తున్నట్టు మానవ జీవితం ఎంత అల్పమైనదో స్ఫురణకు వస్తుంది. 500 అడుగుల ఎత్తులో మెరుపు వేగంతో ప్రయాణించాము. కమాండర్ నేతృత్వంలో కొన్ని సాహస విన్యాసాలు కూడా చేశాను. నమ్మశక్యం కానీ అనుభవం అది. ఒళ్లు గగుర్పొడిచే అనుభూతి" అని రతన్ టాటా చెప్పుకొచ్చారు. యుద్ధ విమానం నడుపుతూ రతన్ టాటా ఎంతో థ్రిల్ అయ్యారని ఎఫ్-16 కమాండర్ కూడా చెప్పుకొచ్చారు. "మా ప్రయాణంలో హైలైట్ అంటే.. 500 అడుగుల ఎత్తులో 600 నాట్‌ల వేగంతో దూసుకుపోవడమే. అసలు ఎఫ్-16 ఎంత వేగంగా వెళ్లగలదో తెలిసేది అప్పుడే" అని ఆయన చెప్పుకొచ్చారు. ఎయిర్ షో సందర్భంగా లాక్ హీడ్ మార్టిన్ రతన్ టాటాకు ఎఫ్-16 విమానానికి సంబంధించి ఓ చిన్న నమూనా బొమ్మను బహుమానంగా ఇచ్చింది. అయితే, ఎఫ్-16ను నడిపిన మరుసటి రోజే రతన్ టాటా మరో యుద్ధ విమానంలో విహరించారు.

# పరువు నష్టం కేసులో మంత్రి కొండా సురేఖకు నోటీసులు

తెలుగు చిత్ర పరిశ్రమను కూడా ప్రస్తావించారు. ముఖ్యంగా సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను ప్రస్తావించడం, వారి వ్యక్తిగత విషయాలను మీడియా ముఖంగా మాట్లాడడంతో అవి కాస్త హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. అక్కినేని కుటుంబం, నటి సమంతపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేగడంతో మంత్రి కొండా సురేఖ ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. తన వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే కానీ సమంత మనోభావాలను దెబ్బతీయడం కాదన్నారు. స్వయం శక్తితో ఆమె ఎదిగిన తీరు తనకు కేవలం అభిమానం మాత్రమే కాదు ఆదర్శం కూడా అని పేర్కొన్నారు. తన వ్యాఖ్యల పట్ల సమంత కానీ, ఆమె అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే బేషరతుగా ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు చెప్పారు. అన్యధా భావించవద్దని కొండా సురేఖ వెల్లడించారు.
ట్యాక్సీ డ్రైవర్ కోసం వివాహిత రచ్చ.. భర్త, పిల్లలను వదిలి లండన్ నుంచి హైదరాబాద్‌కు!
గుర్తు తెలియని వ్యక్తి తన అందాన్ని పొగడగానే ఓ వివాహిత మనసు గతితప్పింది. నీ నవ్వు ముత్యాల వర్షం కురిపిస్తుందని మెసేజ్ చేయగానే తన 17 యేళ్ల వివాహ బందాన్ని కూడా కాలదన్నింది. లండన్‌లో లక్షల్లో సంపాదించే భర్త, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు, విలాసవంతమైన జీవితాన్ని వదిలి.. ఓ ట్యాక్సీ డ్రైవర్ మాయమాటలు నమ్మి..

# ట్యాక్సీ డ్రైవర్ కోసం వివాహిత రచ్చ.. భర్త, పిల్లలను వదిలి లండన్ నుంచి హైదరాబాద్‌కు!



హైదరాబాద్9: గుర్తు తెలియని వ్యక్తి తన అందాన్ని పొగడగానే ఓ వివాహిత మనసు గతితప్పింది. నీ నవ్వు ముత్యాల వర్షం కురిపిస్తుందని మెసేజ్ చేయగానే తన 17 యేళ్ల వివాహ బందాన్ని కూడా కాలదన్నింది. లండన్‌లో లక్షల్లో సంపాదించే భర్త, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు, విలాసవంతమైన జీవితాన్ని వదిలి.. ఓ ట్యాక్సీ డ్రైవర్ మాయమాటలు నమ్మి భర్త, పిల్లలను వదిలేసి హైదరాబాద్‌కు వచ్చింది. భర్త ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, తిరిగి భర్త వద్దకు పంపించేందుకు విమానం ఎక్కించారు. ఈ విచిత్ర ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం..
హైదరాబాద్ అల్వాల్‌కు చెందిన ఓ జంటది 17 ఏళ్ల వివాహ బంధం. వీరికి 13 ఏళ్ల కుమారుడు, 12 ఏళ్ల కుమార్తె సంతానం. కొన్నాళ్ల క్రితం భర్తకు లండన్‌లో జాబ్ రావడంతో అతడు అక్కడికి వెళ్లాడు. ఈ ఏడాది ప్రారంభంలో మహిళ తల్లి అనారోగ్యంతో మరణించడంతో ఆమె అస్తికలను కలిపేందుకు వెళ్తూ ఓ ట్యాక్సీని బుక్ చేసుకొని వెళ్లి వచ్చింది. అనంతరం సదరు ట్యాక్సీ డ్రైవర్ శివకు గూగుల్ పే ద్వారా బిల్లు చెల్లించింది. ఇక అప్పటి నుంచి ఆమెపై కన్నేసిన సదరు డ్రైవర్ శివ.. ఆమె ఫోన్‌కు నిత్యం మెసేజ్‌లు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో పెద్దగా పట్టించుకోకపోయినా.. ఆ తర్వాత అతని పొగడ్తలకు మహిళ లొంగిపోయింది. దీంతో అతడితో ఫోన్‌లో మాట్లాడటం ప్రారంభించింది. ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన అత్తింటి వారు ఆమె భర్తకు సమాచారం అందించారు. ఈ క్రమంలో గత నెల 16న ఆమెను, పిల్లలను కూడా లండన్‌కు రప్పించాడు. అయితే అక్కడికి వెళ్లినా మహిళ తన తీరు మార్చుకోలేదు. ట్యాక్సీ డ్రైవర్ శివతో చాటింగ్ కొనసాగించింది. ఈ క్రమంలో గత నెల 29న భర్త తల్లి చనిపోవడంతో అతను హైదరాబాద్ వచ్చాడు. ఆ మరుసటి రోజే వివాహిత తన ఇద్దరు పిల్లలను లండన్‌లోని ఓ పార్కుకు తీసుకొచ్చి అక్కడే వదిలేసి.. ఎవరికీ చెప్పకుండా ట్యాక్సీ డ్రైవర్‌ను బర్త్‌డే వేడుకల కోసం ఆగమేఘాల మీద హైదరాబాద్ చేరుకుంది. తల్లి ఎటో వెళ్లిపోయిందని పిల్లలు ఫోన్ చేసి చెప్పడంతో భర్త వెంటనే భార్యకు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచాఫ్ వచ్చింది. దీంతో అతను లండన్ వెళ్లి ఆరా తీయగా.. భార్య హైదరాబాద్ వెళ్లినట్లు తేలింది. తుదకు ఆమెకు కాల్ కలవడంతో తనను ఎవరో కిడ్నాప్ చేసి శంషాబాద్ మధురానగర్ నుంచి బాలాపూర్ వైపు తీసుకెళ్తున్నట్లు భర్తకు చెప్పింది. వెంటనే భర్త ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు బృందాలుగా ఏర్పడి మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మహిళ మొబైల్ లొకేషన్ ఆధారంగా ఆమె గోవాలో ఉన్నట్లు తేలింది. దీంతో పోలీసులు ఆమెకు ఫోన్ చేయగా తన లైవ్ లొకేషన్‌ను పోలీసులకు పంపింది. అక్కడి నుంచి బస్సులో హైదరాబాద్ వస్తున్నట్లు తెలిపింది. ఆమె కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేసిన పోలీసులు సోమవారం ఉదయం ఆరాంఘర్ వద్ద ట్యాక్సీ డ్రైవర్ శివ, వివాహితను అదుపులోకి తీసుకుని ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తన భార్యను తిరిగి లండన్ పంపాలని భర్త ఆర్‌జీఐఏ పోలీసులను కోరడంతో.. వారు సోమవారం సాయంత్రం లండన్ విమానం ఎక్కించారు. మరోవైపు ట్యాక్సీ డ్రైవర్ శివపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాశ్మీర్‌లో అధికారపక్షం.. జమ్ములో ప్రతిపక్షం.. మంత్రివర్గంలో సమతుల్యత ఎలా సాధ్యం?

ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఒక సవాల్.. ఆ తర్వాత ఏర్పాటు చేసే మంత్రివర్గంలో ఆ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు తగిన ప్రాతినిథ్యం కల్పించడం మరో సవాల్. ప్రాంతాలవారిగా ప్రజలు భిన్నమైన తీర్పునిస్తే ఒక ప్రాంతానికి అసలు ప్రాతినిథ్యమే లేకుండా పోతుంది. ఉదాహరణకు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణనే తీసుకుంటే.. హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో అధికారపార్టీకి సీట్లు రాలేదు. ప్రస్తుత కేబినెట్‌లో రాజధాని ప్రాంతం నుంచి ఏ ఒక్కరికీ ప్రాతినిథ్యం లేకుండా పోయింది. ప్రతిరాష్ట్రంలో అటూఇటుగా ఇలాంటి పరిస్థితి సహజమే. అలాంటప్పుడు శాసనసభతో పాటు శాసన మండలి ఉన్న రాష్ట్రాల్లో ఆ ప్రాంతానికి చెందిన నేతను మంత్రివర్గంలోకి తీసుకుని సమతుల్యత సాధించే ప్రయత్నం చేస్తుంటారు. కానీ ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీలో ఓ ప్రాంతానికి పూర్తిగా ప్రాతినిథ్యమే లేకుండా పోతుంది. ఒకనాటి జమ్ము-కాశ్మీర్ 3 భిన్న స్వరూపాల కలబోతలా ఉండేది. కాశ్మీర్ లోయ, జమ్ము ప్రాంతం, లద్దాఖ్ పీఠభూమి భౌగోళికంగానే కాదు.. సంస్కృతి, సాంప్రదాయాలు, మతం, భాష, వాతావరణం సహా అనేకరకాలుగా మూడు భిన్నత్వాలను కలిగి ఉన్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము-కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలను వేరు చేయగా.. ప్రస్తుతం మిగిలిన జమ్ము-కాశ్మీర్ రెండు భిన్నత్వాలకు వేదికగా నిలిచింది. తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలు కూడా అదే మాదిరిగా వచ్చాయి. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో 68.31 శాతం మంది ముస్లింలు, 28.44 శాతం మంది హిందువులు ఉన్నారు. సిక్కులు 1.87% ఉండగా.. బౌద్ధులు, క్రైస్తవులు, జైనులు, ఇతర మతాలవారు అత్యల్ప సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 17 జిల్లాల్లో ముస్లిం జనాభా అత్యధికంగా ఉంది. వాటిలో కాశ్మీర్ లోయ పూర్తిగా ముస్లిం మెజారిటీ ప్రాంతంగా ఉంది. జమ్ము ప్రాంతంలో హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలోని 90 స్థానాల్లో కాశ్మీర్ లోయలో 47 స్థానాలుండగా.. జమ్ము ప్రాంతంలో 43 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్ లోయలో నేషనల్ కాన్ఫరెన్స్ (%జీఖచీజ%) అత్యధిక సీట్లు గెలుపొందింది. హిందూ జనాభా ఉన్న జమ్ము ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) స్వీప్ చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది. వాటిలో ఒక్కటి కూడా హిందూ మెజారిటీ ప్రాంతంలో లేదు. గెలుపొందినవారిలో ఒక్కరు కూడా హిందువు లేరు. నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి గెలుపొందిన 42 సీట్లలో ఇద్దరు మాత్రమే హిందువులున్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ (%ూూజ%)కు ఆనుకున్న నౌషేరా నుంచి సురీందర్ కుమార్ చౌదరి గెలుపొందగా, రాంబన్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన అర్జున్ సింగ్ రాజు నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఇలా మొత్తంగా చూస్తే.. జమ్ము ప్రాంతం పూర్తిగా ప్రతిపక్షానికి వేదికవగా.. కాశ్మీర్ లోయ, లైన్ ఆఫ్ కంట్రోల్‌కు ఆనుకున్న ప్రాంతాలు పూర్తిగా అధికారపక్షానికి అండగా నిలిచాయి.

# సీఎంవో కార్యాలయానికి సీలు.. ఇంటి సోఫా కూర్చోని ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ఢిల్లీ సీఎం అతిషీ



ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసం విషయంలో ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం ముదిరింది. ముఖ్యమంత్రి అతిషి సీఎం నివాసాన్ని ఖాళీ చేయడంపై బీజేపీ లక్ష్యంగా ఆప్ నేతలు ఫైర్ అవుతున్నారు. నవరాత్రుల సమయంలో ఇంటి నుండి బయటకు విసిరిన మహిళా ముఖ్యమంత్రి వస్తువులను చూడండి.. ఢిల్లీ ప్రజల కోసం ఆమె అంకితభావం కూడా చూడాలంటూ సీఎం ఫోటోలను షేర్ చేస్తూ కేంద్రంపై ఫైర్ అవుతున్నారు అప్ నేతలు. బీజేపీ ఆదేశానుసారం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసాన్ని బలవంతంగా ఖాళీ చేయించారని సీఎంఓ కార్యాలయానికి తాళం వేశారని ఆరోపించారు. అమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో %జవీ% అతిషికి సంబంధించిన కొన్ని చిత్రాలను షేర్ చేశారు. సీఎం నుంచి ఢిల్లీ ప్రజలు ఇచ్చిన ఇంటిని లాక్కున్నారు. కానీ, ఢిల్లీ ప్రజల కోసం పని చేయాలనే ఆమె అభిరుచిని ఎలా లాక్కుంటారని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. నవరాత్రుల సందర్భంగా ఓ మహిళా ముఖ్యమంత్రి ఇంటి వస్తువులను ఆమె ఇంటి నుంచి బయటకు తీయడాన్ని మీరు చూస్తున్నారని, ఢిల్లీ ప్రజల కోసం ఆమె చేస్తున్న అంకితభావాన్ని కూడా చూస్తారని ఆయన అన్నారు. దీంతో పాటు మహా అష్టమి శుభాకాంక్షలు తెలిపారు. సంజయ్ సింగ్ పోస్ట్ చేసిన చిత్రాలలో, సీఎం అతిషి సోఫాలో కూర్చుని ఫైల్‌పై సంతకం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఆమె ముందు చాలా అట్ట పెట్టెలు కూడా ఉన్నాయి. అవి ముఖ్యమంత్రికి సంబంధించినవిగా ఆప్ నేతలు చెబుతున్నారు. అంతకుముందు, ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం (%జమీూ%) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, సివిల్ లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం బలవంతంగా ఖాళీ చేయించారని ఆరోపించారు. ఎల్‌జీ వీకే సక్సేనా దానిని బీజేపీ నాయకుడికి కేటాయించాలనుకుంటున్నారని ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లా ముఖ్యమంత్రి అధికారిక నివాసం కాదని గతంలో ఎల్‌జీ కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే ముఖ్యమంత్రి అతిశికి ఇంకా కేటాయించలేదు. అతిషి తన వస్తువులను కేటాయించకుండా అక్కడే ఉంచారు. తరువాత దానిని స్వయంగా అక్కడ నుండి ఎలా తొలగించారని ఎల్‌జీ కార్యాలయ ప్రతినిధి ప్రశ్నిస్తున్నారు. అసలు కార్యాలయం ఇవ్వకుండానే వస్తువులు ఎలా బయటకు వస్తాయంటున్నారు. ఇదిలావుంటే, ఈ బంగ్లా యాజమాన్యం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వద్ద ఉంది. ఒకవేళ బంగ్లా ఖాళీగా ఉంటే, వారే దానిని స్వాధీనం చేసుకుంటారు. అక్కడ ఉంచిన వస్తువుల జాబితాను తయారు చేసిన తర్వాతే ఈ బంగ్లా కేటాయింపు జరుగుతుంది. ఆప్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎల్‌జీ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు జాబితా సిద్ధం చేసిన వెంటనే ఈ బంగ్లాను సీఎం అతిశీకి కేటాయించనున్నారు. కాగా, దీనికి ముందు, అరవింద్ కేజ్రీవాల్ స్థానంలో ముఖ్యమంత్రి అయిన అతిషి మూడు రోజుల క్రితం సోమవారం తన వస్తువులతో ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉన్న బంగ్లాకు వచ్చారు. ఈ బంగ్లా 9 సంవత్సరాలకు పైగా అరవింద్ కేజ్రీవాల్ వద్ద ఉంది. అతను సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాత దానిని ఖాళీ చేశారు

# జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హెూదాకే మా ప్రాధాన్యత: ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్: కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హెూదాను రాబట్టుకోవడానికే తమ ప్రాధాన్యత అని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు , కాబోయే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఒమర్ అబ్దుల్లానే కాబోయే సిఎం అని ఆయన తండ్రి ఫరూఖ్ అబ్దుల్లా స్పష్టం చేశారు.
ఒమర్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వం మారితే తప్ప ఆర్టికల్ 370 పునరుద్ధరణ జరగదన్నారు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర



హెూదా కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. సర్వేలన్నీ అనుకూలంగా వెలువడ్డాక కూడా హర్యానాలో కాంగ్రెస్ ఎందుకు ఓడిపోయిందో సమీక్షించుకోవాలన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం11 అక్టోబర్ 2024

# రోడ్డు ప్రమాదంలో హోంగార్డు సుబ్బరాజు మృతి




**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**రోడ్డు ప్రమాదంలో హోంగార్డు ఓంకారం సుబ్బరాజు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... మెట్ పల్లి పట్టణానికి చెందిన ఓంకార్ సుబ్బరాజు జగిత్యాలలో హోంగార్డు గా విధులు నిర్వస్తున్నాడు. గురువారం విధులకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో నిజామాబాద్ డిపోకు చెందిన టీఎస్ 16 యుసి 9963 ఆర్టీసీ బస్సు నిజామాబా ద్ నుండి కరీంనగర్ వెళుతున్న క్రమంలో మెట్ పల్లి పట్టణ శివారు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో హోంగార్డు సుబ్బరాజు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య , ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# నాగిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ కమిటీ బతుకమ్మ సంబరాలు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**కుత్బుల్లాపూర్ 130 సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ మహిళా కమిటీ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా కమిటీ సంయుక్తంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు స్థానిక గణేష్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ రాజనోళ్ల లక్ష్మి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 130 డివిజన్ మహిళా ప్రెసిడెంట్ తరిమిశెట్టి తులసి జిల్లా ప్రధాన కార్యదర్శి జాజుల రమ్య, రఫియా బేగం అర్చన, కూకట్పల్లి కాన్స్టెన్సీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి నిజాంపేట్ 12 డివిజన్ జి కోటేశ్వరి, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, సంతోషి, మొదలైన నాయకురాళ్లు మరియు అతిదులుగా 130 డివిజన్ ప్రెసిడెంట్ సోమన్న గారిశ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ హరి కిరణ్, ట్రెజరర్ భాస్కర్ రెడ్డి, రాజు చారి, నరసింహారెడ్డి, బాలాజీ, మౌలాలి,మొదలైనవారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు మరియు మహిళా నాయకురాళ్లను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి సత్కరించారు.

# పిడుగుపాటుకు ఒకరు మృతి, ముగ్గురికి అస్వస్థత



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో పిడుగుపడి ఒకరు మృతి చెందగా ముగ్గురికి అస్వస్థత ఏర్పడింది.నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో పిడుగుపడి ఒకరు మృతి చెందగా ముగ్గురికి అస్వస్థత ఏర్పడింది. దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో వ్యవసాయ పనుల వద్ద ఉండగా గురువారం మధ్యాహ్నం భారీ వర్షం ఉరుములు, మెరుపులతో కురిసింది. దాంతో పిడుగు పడగా ఒకరు మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడం వల్ల వారిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# డ్రైవర్ కు వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**మేడ్చల్ మండల్ దేవర యంజల్ లోనీ ఫ్లిప్ కార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్ ఎండి. శ్రీనివాస్ దగ్గర టాటా ఏసీ డ్రైవర్ గా కమత ప్రసాద్ యాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ గ పనిచేస్తున్న ప్రసాద్ యాదవ్ టాటా ఏసీ డ్రైవర్ గా డ్యూటీ మానేయడం జరిగింది. శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్, ఎండి శ్రీనివాస్, డ్రైవర్ కి ఇవ్వాల్సిన ఒక్క నెల వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్, ఎండి. శ్రీనివాస్, దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన ఒక నెల వేత్తనం గురించి మాట్లాడి, ప్రసాద్ యాదవ్ కి ఇప్పించడం జరిగింది. డ్రైవర్ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి






## - గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
## - మేడిపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్
## - వార్షిక తనిఖీల్లో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**మేడిపల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్ల ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు ,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు శ్యామ్ రాజ్,శ్రీకాంత్ ,నవీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు






**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**హాలియా పట్టణం, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ నివాసం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నియోజక వర్గంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు.జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నోముల భగత్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరం నిర్వహించి, మొక్కను నాటిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ భగత్ మాట్లాడుతూ.. నా పై అభిమానంతో విచ్చేసి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు. మీ అభిమానం, ఆశీస్సులు, మీరు చూపిస్తున్న ప్రేమ ఎల్లప్పుడు నాపై ఇలాగే ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. అనంతరం నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేసారు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల్ నాయకులు పిడిగం నాగయ్య కూరాకుల వెంకటేశ్వర్లు రవి తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్ కు వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**మేడ్చల్ మండల్ దేవర యంజల్ లోనీ ఫ్లిప్ కార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్ ఎండి. శ్రీనివాస్ దగ్గర టాటా ఏసీ డ్రైవర్ గా కమత ప్రసాద్ యాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ గ పనిచేస్తున్న ప్రసాద్ యాదవ్ టాటా ఏసీ డ్రైవర్ గా డ్యూటీ మానేయడం జరిగింది. శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్, ఎండి శ్రీనివాస్, డ్రైవర్ కి ఇవ్వాల్సిన ఒక్క నెల వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన శ్రీనివాస్ ట్రాన్స్ పోర్ట్, ఎండి. శ్రీనివాస్, దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన ఒక నెల వేత్తనం గురించి మాట్లాడి, ప్రసాద్ యాదవ్ కి ఇప్పించడం జరిగింది. డ్రైవర్ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



## - రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు రావలని వినతి

**రాజన్న సిరిసిల్ల ( మన వెలుగు ) అక్టోబర్ 10 :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో,వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు,రావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.దీనిపై సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు. యారన్ డిపో ఏర్పాటు చేయా లని దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేస్తూ వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ 50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న వాటిని నెరవేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో మంజూరు చేయడం పట్ల, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఎక్స్గ్రెసియా విధి విధానాలు విడుదల చేయడం పట్ల గల్ఫ్ కార్మికులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సరస్వతి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 10 :** చింతల్ డివిజన్ హనుమాన్ దేవాలయం, ఎన్. ఎల్.బి నగర్, పద్మశాలి బస్తీ, వల్లభాయ్ పటేల్ నగర్, వివేకానంద నగర్ బస్తీలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని సరస్వతి అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఎన్.ఎల్. బి.నగర్ లో అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎన్.ఎల్ .బి నగర్ లోని హనుమాన్ దేవాలయం మరియు బస్తీల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభాకర్ గుప్త, కూన జగన్ గౌడ్, ఆర్.కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్ గౌడ్, ప్రశాంత్, సంపత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

**పద్మశాలి బస్తీ లో....**

పద్మశాలి బస్తీ లో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, సాయి, సంతోష్, రాజు, కవిత, జ్యోతి, అనురాధ, జ్యోతి ప్రభ, స్వాతి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

**వల్లభాయ్ పటేల్ నగర్ లో...**

వల్లభాయ్ పటేల్ నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కుమార్ యాదవ్, నర్సింహా రెడ్డి, సోహేల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద నగర్ లో...**



వివేకానంద నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, నాగ రాణి, రేణుక, శ్రీహరి, ప్రసాద్, పవన్, శ్రీధర్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బస్వరాజు, శేఖర్ రావు, శౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సురభి నవీన్ కుమార్





**కోరుట్ల / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 10 :** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ప్రాజెక్ట్ ఆఫ్ ను వే ఫౌండేషన్ అసోసియేటెడ్ సి ఎస్ ఆర్ సపోర్ట్ కోల్ ఇండియా లిమిటెడ్ వారి తో సంప్రదించి పైడి మడుగు గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ స్థాపనకు కృషిచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ గురువారం నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. యూనిట్ స్థాపించడానికి కృషిచేసిన సురభి నవీన్ కుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా శుద్ధి చేసిన నీటిని వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు కార్యక్రమంలో బిజెపి గురుట్ల మండల అధ్యక్షుడు పాంచరి విజయ్ కుమార్ బిజెపి బిజెవైఎం నాయకులు వివిధ మోర్చా పదాధికారులు కార్యకర్తలు అభిమానులు పైడుమడుగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..

మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ా% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూలీ రంగులంత వైవిధ్యం.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే



పూతల తయారీలోనూ వాడతారు.రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.



# గుడ్డెందుకు తినాలి?

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**

అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట. కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి. దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది. గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వ ృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?


ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది. గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**సైలెంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం

హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్ట్రాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్టెతస్కోప్ తో హ ృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే సేఫ్...** ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు. సిస్టోలిక్ ప్రజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.



**బీపీ మానిటర్లలో రకాలు...** డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందు బాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్టేతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్...** వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ. 5వేలు.

**ఫలితాల్లో కచ్చితత్వం...** వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హ ృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు..** కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.

**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్..** డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

# అపాచీ చాపర్ తయారీ కేంద్రంతో తెలంగాణకు ప్రపంచ ఖ్యాతి..



తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.తెలంగాణ దేవుళ్లకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అదేంటి దేవుళ్లకు ఐటి షాక్ ఏంటని పరేషాన్ అవుతున్నారా.. నిజమే తెలంగాణలో ప్రముఖ దేవులందరికి ఐటి శాఖ నోటీసులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో దేవుళ్ళకే ఐటీ నోటీసులు అన్న చర్చ ప్రారంభమైంది. ఆదాయపు పన్ను కట్టాలంటూ ఆలయాలకు ఐటీ నోటీసులు ఇవ్వటంతో సంచలనం గా మారింది. ప్రముఖ దేవస్థానం కొమురవెల్లి మల్లన్నకు రూ.11 కోట్లు కట్టాలంటు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. కొమురెల్లి మల్లన్న దేవాలయానికి కాదు తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న టెంపుల్ తో పాటు చదువుల నిలయమైన బాసర సరస్వతి ఆలయానికి సైతం నోటీసులు పంపింది ఆదాయపన్ను శాఖ.

## దేవాలయా లే టార్గెట్

తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వేములవాడ రాజన్న, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు కూడా నోటీసులు అందాయి.మరోవైపు ఆలయాలకు ఐటీ నోటీసులు అందడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్టు ఆలయాలపై కఠిన వైఖరిని అవలంభించడం సమంజసం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో.. అభివృద్ధి పునాదుల్లో రతన్ టాటా పాత్ర ఉంది. ఈ రోజున హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగమే కాకుండా, మోటార్, కమ్యూనికేషన్.. కడకు దేశ రక్షణ డిఫెన్స్ రంగంలోని పునాదుల్లోనూ రతన్ టాటా ఇటికలు ఉన్నాయి.దేశీయ పౌర, సైనిక విపణిలోనూ భారతదేశంలో సికోర్స్కీ %ూ%-92 హెలికాప్టర్‌ను తయారు చేయడానికి టాటా సికోర్స్కీ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్‌తో సంయుక్త భాగస్వామ్య చరిత్రను రతన్ టాటా సృష్టించారు. 200 మిలియన్ల డాలర్లతో హైదరాబాద్‌లో హెలికాప్టర్ల తయారీ కర్మాగారాన్ని ప్రారంభించారు.2010లో తొలి ఎస్ 92 కేబిన్‌ను విడుదల చేసింది. వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 36%-%48 క్యాబిన్‌లకు పెరుగుతుందని అంచనా వేస్తే.. జులై 2013 చివరి నాటికి, 39 క్యాబిన్‌లు రెడీ అయ్యాయి. భారతదేశంలో లాక్‌హీడ్ సీ-130 హెర్క్యులస్, లాక్‌హీడ్ సీ -130జే సూపర్ హెర్క్యులస్ కోసం ఏరో నిర్మాణాలను ఉత్పత్తి చేస్తోంది. ఇది 74:26 జాయింట్ వెంచర్, ప్రస్తుతం హెర్క్యులస్ సెంటర్ వింగ్ బాక్స్‌లు ఎంపెనేజ్‌లను సమీకరించేందుకు డిఫెన్స్, స్పేస్ భాగస్వామ్యంతో, కంపెనీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లైట్-కార్గో ఫ్లీట్ రెన్యూవల్ ప్రోగ్రాం కోసం ఈయాడ్స్ కాసా సీ-295ను రంగంలోకి దించింది, దీన్ని భారత ప్రభుత్వం 13 మే 2015న ఆమోదించింది. ప్రాజెక్ట్ కింద 16 పూర్తి విమానాలు దిగుమతి చేస్తారు. 40 విమానాలు దేశంలో తయారు చేస్తారు.బోయింగ్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో టాటా బోయింగ్ ఏరోస్పేస్ జాయింట్ వెంచర్ కు పునాది వేసింది. బోయింగ్ ఏ హెచ్ -64 అపాచీ హెలికాప్టర్ ఫ్యూజ్ లేజ్‌లు, ఇతర ఏరో స్ట్రక్చర్‌లను -ఉత్పత్తికి , ఏరోస్పేస్‌లో ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ లను కొనసాగిస్తోంది. చివరికి ప్రపంచవ్యాప్తంగా ఏహెచ్ -64 ఫ్యూజ్‌లేజ్‌ల ఏకైక ఉత్పత్తిదారిగా హైదరాబాద్ ఆవతరించింది . అపాచీని యునైటెడ్ స్టేట్స్ , భారతదేశంతో సహా 15 ఇతర దేశాలు అపాచీలపై మక్కువ పెంచుకున్నాయి. బోయింగ్ వాణిజ్య , సైనిక విమానాల కోసం ఏరోస్ట్రక్చర్లను తయారు చేయడానికి బోయింగ్, టాటా గ్రూప్ కంపెనీలు భారతదేశంలో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేశాయి. టాటా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ పవర్, మిషన్ ఎక్విప్‌మెంట్ క్యాబినెట్‌ల కోసం కంపోజిట్ ప్యానెల్‌లను పంపిణీ చేసింది. పీ -8%×% దీర్ఘ-శ్రేణి సముద్ర నిఘా, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ ఎయిర్‌క్రాఫ్ట్ కోసం సహాయక పవర్ యూనిట్ డోర్ ఫెయిరింగ్‌లను అందించింది. టాటా ఏరో లిమిటె మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్ బోయింగ్ 787-9 కోసం కాంప్లెక్స్ ఫ్లోర్ బీమ్‌లను తయారు చేస్తోంది, ఇది అసాధారణమైన పర్యావరణ, ఇంధన సమర్థవంతమైన సామర్థ్యాలతో అత్యంత ఆధునిక విమానంగా చెప్పుకోవచ్చు.రతన్ టాటా ఆంధ్రా యూనివర్సిటీలో ఉమ్మడి పరిశోధనలు జరగాలని రతన్ టాటా సూచనలు చేశారు . విశాఖపట్నంలో ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశానికి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి. నాగేశ్వరరావుతో కలిసి టాటా ట్రస్ట్ చైర్మన్ రతన్ ఎన్.టాటా పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీతో కలిసి సంయుక్తంగా పరిశోధనలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని టాటా ట్రస్టుల చైర్మన్ రతన్ ఎన్.టాటా తెలిపారు. 2018లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టాటా మాట్లాడుతూ గత తొమ్మిది దశాబ్దాల కాలంలో ఏయూ సాధించిన ఘనతలను విని ఆకట్టుకున్నట్లు చెప్పారు. "సంవత్సరాలుగా విశ్వవిద్యాలయం యొక్క గొప్ప నాయకత్వం దేశానికి దాని సహకారం గురించి విన్నప్పుడు నేను ఆశ్చర్యపోయాను" అని అతను చెప్పాడు. అదే సందర్బంగా ఉమ్మడి పరిశోధనలకు కలసి రావాలని ఆంధ్రా యూనివర్సిటీ రిసెర్చ్ వింగ్ రక్షణ,విమానయాన రంగంలో టాటా గ్రూప్ దేశంలో అగ్రగామిగా వెలుగొందడంలోనూ రతన్ టాటా ఎనలేని కృషిచేశారు. విమానయాన రంగంలో విడిభాగాల తయారీలో టాటా సంస్థ ప్రపంచ సరఫరాదారుగా ఎదగడంలో రతన్ ముఖ్యపాత్ర పోషించారు. రక్షణ ఉత్పత్తులకు సంబంధించి రక్షణ మంత్రిత్వశాఖకు నమ్మకమైన భాగస్వామిగా టాటా డిఫెన్స్‌ను తీర్చిదిద్దారు. ప్రధాని మోదీ ఇచ్చిన భారత్‌లో తయారీ నినాదాన్ని గట్టిగా సమర్థించిన రతన్ టాటా యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు, రవాణా విమానాలు, ఆయుధ వ్యవస్థలు, మానవ రహిత వ్యవస్థల తయారీని టాటా గ్రూప్ నుంచి పెద్దఎత్తున చేపట్టారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏరోఇంజిన్, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పారు. లక్షల కోట్లు విలువైన సంస్థగా 'టాటా ఏ అండ్ డీ'ని తీర్చిదిద్దారు. మరోవైపు టాటాలకు సొంత విమానయాన సంస్థ ఉండాలన్న చిరకాల కోరికను సైతం రతన్ టాటా సాకారం చేశారు. తమచేతి నుంచి చేజారిన ఎయిరిండియాను ఇటీవల తిరిగి ఆయన సొంతం చేసుకున్నారు.కొత్త తరాన్ని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండే రతన్ టాటా తొలిసారి టాటా కుటుంబంలో కాకుండా బయటి వ్యక్తికి సారథ్య బాధ్యతలు అప్పగించారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగారు. తన వారసుడిగా సైరస్ మిస్త్రీని ప్రకటించారు. అయితే మిస్త్రీపై పలు ఆరోపణలు రావడం వల్ల 2016 అక్టోబరు 24న మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ %-% టాటా గ్రూప్ తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12న నటరాజన్ చంద్రశేఖరన్‌ను టాటాసన్స్ ఛైర్మన్‌గా నియమించారు. పదవీ విరమణ తర్వాత కూడా రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతూ, కంపెనీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.రతన్ టాటా ఆ జన్మాంతం 'దేశమే ముందు' అనే సిద్ధాంతాన్ని ఆచరించారు. దేశ పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో ఎప్పుడూ ముందుండేవారు. అత్యంత నిరాడంబర జీవితాన్ని ఆయన గడిపారు. ముంబయిలోని చిన్న ఇంట్లో నివసించారు.పెళ్లికూడా చేసుకోలేదు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ప్రేమలో పడిన రతన్ టాటా పెళ్లి మాత్రం చేసుకోలేకపోయారు. రతన్ ప్రేమించిన అమ్మాయి తల్లిదండ్రులు ఆ సమయంలో భారత్-చైనా యుద్ధం జరుగుతోందంటూ ఆమెను భారత్ పంపేందుకు నిరాకరించారు. దీనితో ఆయన జీవితాంతం పెళ్లి చేసుకోకుండానే ఉండిపోయారు. టాటా గ్రూప్ బాధ్యతల్లో నిమగ్నమయ్యాక ఇక ఆయన పెళ్లి గురించి ఆలోచించలేదు. టాటా గ్రూప్ విస్తరణకే తన జీవితాన్ని అంకితం చేశారు. పారిశ్రామిక మేరు నగధీరుడుగా చెప్పుకునే రతన్ టాటాను కేంద్ర ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్‌తో ఘనంగా సత్కరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు నవరత్న బిరుదు ఇచ్చింది. లెక్కలేనన్ని దేశ, విదేశీ విద్యాలయాలు, సంస్థలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు అందించి, తమ గౌరవాన్ని పెంచుకున్నాయి. 2007 ఫిబ్రవరిలో బెంగళూరు వేదికగా ఎయిరో ఇండియా షో జరిగింది. ఈ షోలో అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ కూడా పాల్గొని తన ఎఫ్-16 యుద్ధ విమానాన్ని ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఎఫ్-16ను నడపాలంటూ సంస్థ ఆహ్వానించడంతో రతన్ టాటా తొలిసారిగా యుద్ధ విమానాన్ని నడిపారు. అనుభవజ్ఞుడైన అమెరికా పైలట్ మార్గదర్శకత్వంలో కోపైలట్ రతన్ టాటా ఎఫ్-16లో గాల్లో దూసుకుపోయారు. దాదాపు అరగంట పాటు పూర్తిస్థాయిలో పైలట్‌గా విమానాన్ని నియంత్రిస్తూ ఎంజాయ్ చేశారు.యుద్ధ విమానం నడపడం ఒళ్లు గగుర్పొడిచే అనుభవం అని ఆయన ఆ తరువాత మీడియాకు తెలిపారు. "గగనతనంలో విహరిస్తున్నట్టు మానవ జీవితం ఎంత అల్పమైనదో స్ఫురణకు వస్తుంది. 500 అడుగుల ఎత్తులో మెరుపు వేగంతో ప్రయాణించాము. కమాండర్ నేతృత్వంలో కొన్ని సాహస విన్యాసాలు కూడా చేశాను. నమ్మశక్యం కానీ అనుభవం అది. ఒళ్లు గగుర్పొడిచే అనుభూతి" అని రతన్ టాటా చెప్పుకొచ్చారు. యుద్ధ విమానం నడుపుతూ రతన్ టాటా ఎంతో థ్రిల్ అయ్యారని ఎఫ్-16 కమాండర్ కూడా చెప్పుకొచ్చారు. "మా ప్రయాణంలో హైలైట్ అంటే.. 500 అడుగుల ఎత్తులో 600 నాట్‌ల వేగంతో దూసుకుపోవడమే.



అసలు ఎఫ్-16 ఎంత వేగంగా వెళ్లగలదో తెలిసేది అప్పుడే" అని ఆయన చెప్పుకొచ్చారు. ఎయిర్ షో సందర్భంగా లాక్ హీడ్ మార్టిన్ రతన్ టాటాకు ఎఫ్-16 విమానానికి సంబంధించి ఓ చిన్న నమూనా బొమ్మను బహుమానంగా ఇచ్చింది. అయితే, ఎఫ్-16ను నడిపిన మరుసటి రోజే రతన్ టాటా మరో యుద్ధ విమానంలో విహరించారు. ఎఫ్-16 కంటే శక్తిమంతమైన ఎఫ్ -18 హార్నెట్ యుద్ధ విమానంలో ఆయన గగనతలంలో దూసుకుపోయారు. అమెరికా ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ కార్యకలాపాలకు ఎఫ్ %-% 18 అప్పట్లో కీలకంగా ఉండేది. వైమానిక రంగంపై విశేషాసక్తి కనబరిచే రతన్ టాటాకు వరుసగా రెండుసార్లు యుద్ధ విమానాల్లో విహరించే అవకాశం రావడంతో తన కల నేరవేరినట్టు భావించారట.రతన్ టాటా వ్యాపారాలను అర్థం చేసుకునే విధానంపై తొలుత చాలామంది పలు ప్రశ్నలు సంధించారు. కానీ, 2000లో బ్రిటీష్ టెట్లీ గ్రూప్‌ను కొనుగోలు చేసి, ఆయన అందర్ని ఆశ్చర్యపరిచారు. నేడు టాటా గ్లోబల్ బెవరేజస్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద టీ కంపెనీ. ఆ తర్వాత యూరప్‌కు చెందిన రెండో అతిపెద్ద స్టీల్ తయారీ కంపెనీ 'కోరస్'ను కొనుగోలు చేశారు. ఈ డీల్‌పై విమర్శకులు పలు ప్రశ్నలు సంధించినప్పటికీ, తన సామర్థ్యాన్ని టాటా గ్రూప్ రుజువు చేసి చూపించింది. 2009లో ఢిల్లీ ఆటో ఎక్స్ సందర్భంగా లక్ష రూపాయలకే టాటా 'నానో' కారును ప్రజల ముందుకు తీసుకొచ్చారు. నానోకు ముందు 1998లో టాటా మోటార్స్ 'ఇండికా' కారును మార్కెట్లోకి లాంచ్ చేసింది. భారత్‌లో డిజైన్ చేసిన తొలి కారు ఇదే. ఈ కారు తొలుత విఫలమైంది. దీంతో, ఫోర్డ్ మోటార్ కంపెనీకి దీన్ని అమ్మాలని రతన్ టాటా నిర్ణయించారు. డెట్రాయిట్ వెళ్లినప్పుడు బిల్ ఫోర్డ్‌ను కలిశారు. అయితే, ఈ వ్యాపారం గురించి సరైన అవగాహన లేనప్పుడు ఎందుకు ఈ రంగంలోకి వచ్చారంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఒకవేళ తాము 'ఇండికా'ను కొంటే, భారత కంపెనీకి చాలా పెద్ద మంచి పనిచేస్తున్నట్లు మాట్లాడారు. రతన్ టాటా బృందానికి ఆయన ప్రవర్తన, మాటలు కోపం తెప్పించాయి. సంభాషణను పూర్తి చేయకుండానే అక్కడి నుంచి బయటికి వచ్చేశారు. ఆ తర్వాత, 2008లో పరిస్థితులన్నీ మారిపోయాయి. ఫోర్డ్ కంపెనీ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఫోర్డ్ తన వ్యాపారాలను బ్రిటీష్ లగ్జరీ కార్ల కంపెనీ జాగ్వార్ అండ్ ల్యాండ్ రోవర్‌కు అమ్మింది. తమ లగ్జరీ కారు కంపెనీని కొనుగోలు చేయడం ద్వారా ఫోర్డ్‌కు ఒక భారతీయ కంపెనీ గొప్ప ఉపకారం చేస్తున్నట్లు బిల్ బోర్డ్ అన్నట్లు కుమీ కపూర్ రాశారు. రతన్ టాటా ఈ రెండు ప్రముఖ బ్రాండ్లను 230 కోట్ల డాలర్లకు కొనుగోలు చేశారు.రతన్ టాటా నేతృత్వంలో జరిగిన ఈ కొనుగోళ్లపై కొందరు వ్యాపార విశ్లేషకులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. రతన్ టాటా ఖరీదైన విదేశీ కొనుగోళ్లు ఆయనకు ఖరీదైన డీల్స్‌గా మారాయని వాళ్లు అన్నారు.టాటా స్టీల్ యూరప్ వైట్ ఎలిఫెంట్‌గా మారి, గ్రూప్‌ను తీవ్ర అప్పుల ఊబిలోకి నెట్టింది. రతన్ టాటా విదేశీ కొనుగోళ్లు పూర్తిగా అహంకారం, బ్యాడ్ టైమింగ్‌లో తీసుకున్నవని టీఎన్ నీనన్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలలో భారత వ్యాపారాల్లో అతిపెద్ద అవకాశం టెలికాం. కానీ, రతన్ టాటా ఆ అవకాశాన్ని వదులుకున్నారు" అని ఈ వ్యాపార విశ్లేషకులు అన్నారు. "రతన్ టాటా తప్పు మీద తప్పు చేస్తున్నారు. జాగ్వార్‌ను కొనడం ఆయన గ్రూప్‌కు ఆర్థిక భారమే. కానీ, టీసీఎస్ ఎల్లప్పుడూ టాటా గ్రూప్‌ను అగ్రస్థానంలో నిల బెడుతుంది" అని ప్రముఖ జర్నలిస్ట్ సుచేతా దలాల్ చెప్పారు. 2015లో టాటా గ్రూప్ నికర లాభంలో 60 శాతానికి పైగా ఈ కంపెనీ నుంచే వచ్చాయి. 2016లో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా టీసీఎస్ అతిపెద్ద కంపెనీగా ఉంది.లాబీయిస్ట్ నీరా రాడియాతో జరిగిన టెలిఫోన్ సంభాషణలు లీకవ్వడంతో 2010లో రతన్ టాటా పెద్ద వివాదంలో కూరుకున్నారు. ఆ తర్వాత 2020 అక్టోబర్‌లో, టాటా గ్రూప్ జ్యూవెల్లరీ బ్రాండ్ తనిష్క్ వ్యాపార ప్రకటన కూడా రతన్ టాటాకు పెద్ద తలనొప్పి అయింది. ఆ వ్యాపార ప్రకటనను తనిష్క్ వెనక్కి తీసుకుంది. జేఆర్డీ టాటా బతికి ఉంటే, ఇలాంటి ఒత్తిడి వచ్చేది కాదని చాలామంది భావించారు. కనీసం గంట కూడా సమయం ఇవ్వకుండా 2016 అక్టోబర్ 24న టాటా గ్రూప్ చైర్మన్‌గా సైరస్ మిస్త్రీని తొలగించినప్పుడు కూడా రతన్ టాటాపై విమర్శలు వచ్చాయిూనీ ఇన్ని ఉన్నప్పటికీ, రతన్ టాటా ఎప్పుడూ భారత్‌లోని అత్యంత విశ్వసనీయ పారిశ్రామిక వేత్తల్లో లేరు. భారత్‌లో కోవిడ్ మహమ్మారి వ్యాపించినపుడు రతన్ టాటా అప్పటికప్పుడు టాటా ట్రస్టుల నుంచి రూ.500 కోట్లు, టాటా కంపెనీల నుంచి రూ.1000 కోట్లు ఇచ్చారు. ఆ సమయంలో కరోనా రోగులకు వైద్యం చేయడానికి ప్రాణాలకు తెగించిన డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది ఉండడం కోసం తమ లగ్జరీ హోటళ్లను ఉపయోగించుకోవచ్చని మొట్టమొదట చెప్పిన వ్యక్తి రతన్ టాటానే. ఇప్పటికీ భారత ట్రక్ డ్రైవర్లు తమ వాహనాల వెనుక భాగంలో ఓకే టాటా రాసుకుంటూ ఉంటారు. అంటే నేను నడిపే ఈ ట్రక్కు టాటాది, ఇది విశ్వసనీయమైనది అని చెప్పడానికే. టాటా వేసిన ఒక భారీ గ్లోబల్ ఫుట్‌ప్రింట్ కూడా ఉంది. ఈ జాగ్వార్, ల్యాండ్ రోవర్ కార్లను నిర్మించేది ఈ కంపెనీనే. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రపంచంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఒకటి.ను కోరారు.

టాటా'లకు ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసా? 13 యేళ్ల వయసులో సినిమాటిక్ ట్విస్ట్..

86 వసంతాల వయసులోనూ ముఖంలో చెరగని చిరునవ్వుతో భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్రవేశారు రతన్ టాటా. అనారోగ్య కారణాలతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో అక్టోబర్ 9 రాత్రి 11 గంటల సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. రతన్ టాటా తండ్రి పేరు నావల్ టాటా. అయితే నావల్ టాటా కంటే..%86 వసంతాల వయసులోనూ ముఖంలో చెరగని చిరునవ్వుతో భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్రవేశారు రతన్ టాటా. అనారోగ్య కారణాలతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో అక్టోబర్ 9 రాత్రి 11 గంటల సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. రతన్ టాటా తండ్రి పేరు నావల్ టాటా. అయితే నావల్ టాటా కంటే ముందు అతని పూర్వికులు ఎవరికీ 'టాటా' అనే ఇంటిపేరు లేదు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇందులో ఓ ట్విస్ట్ ఉంది. నావల్ టాటాకు 13 ఏళ్ల వయసున్నప్పుడు అనాథాశ్రమంలో చదువుతున్న సమయంలో అతని పేరు వెనుక 'టాటా' చేరింది. అదెలా జరిగిందో ఇక్కడ తెలుసుకుందాం..

టాటా సన్స్ గ్రూప్ ఏవియేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ అయిన నావల్ టాటాకు డిసెంబర్ 28, 1937న రతన్ టాటా జన్మించారు. నావల్ టాటా పుట్టిన రెండు సంవత్సరాలకే టాటా మిల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ అయ్యారు. నావల్ టాటా పుట్టిన సమయంలో, ఆయన తండ్రి హొర్మూస్జీ అహ్మదాబాద్‌లోని టాటా గ్రూప్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ మిల్స్‌లో స్పిన్నింగ్ మాస్టర్‌గా పని చేస్తున్నారు. కానీ అతను కేవలం ఓ ఉద్యోగి మాత్రమే.. అతనికి 'టాటా' కుటుంబంతో ఎలాంటి సంబంధం ఉండేది కాదు. అతని జీవితంలో %ఖ% టర్న్ 1917లో వచ్చింది. రతన్ టాటా తండ్రి నావల్ టాటా లైఫ్‌లోకి తొంగిచూస్తే.. నావల్ టాటా 1904 ఆగస్టు 30న హోర్మూస్జీ కుటుంబంలో జన్మించారు. ఆయన కుటుంబం ముంబైలో (అప్పటి బొంబాయి) నివసించింది. నావల్ టాటాకు 4 సంవత్సరాల వయస్సున్నప్పుడు, అతని తండ్రి హొర్మూస్జీ 1908లో మరణించారు. అతని మరణం తరువాత, కుటుంబం అకస్మాత్తుగా ఆర్థిక సంక్షోభానికి గురైంది. దీంతో నావల్, అతని తల్లి ముంబై నుంచి గుజరాత్‌లోని నవ్‌సారికి వలస వచ్చారు. ఇక్కడ బలమైన ఉపాధి వనరులు ఏమీ లేవు. నావెల్ తల్లి బట్టల ఎంబ్రాయిడరీలో సొంతంగా చిన్న వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ పని ద్వారా వచ్చే ఆదాయంతోనే కుటుంబాన్ని పోషించేది. నావల్ వయస్సు పెరిగేకొద్దీ, అతని భవిష్యత్తు గురించి తల్లి ఆందోళన చెందింది.నిరంతర స్వాప్నికుడు, అలుపెరుగని శ్రామికుడు, భావితరాలకు మార్గదర్శకుడు అయిన రతన్‌టాటా తుదిశ్వాస విడిచారు. గొప్ప మానవతావాది కన్నుమూశారు. ఈ దేశం గర్వంగా చెప్పుకునే వ్యాపార సంస్థను నడిపించిన ఈ నాయకుడు, ఇక సెలవంటూ వెళ్లిపోయారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని. నిరంతర స్వాప్నికుడు, అలుపెరుగని శ్రామికుడు, భావితరాలకు మార్గదర్శకుడు అయిన రతన్‌టాటా తుదిశ్వాస విడిచారు. గొప్ప మానవతావాది కన్నుమూశారు. ఈ దేశం గర్వంగా చెప్పుకునే వ్యాపార సంస్థను నడిపించిన ఈ నాయకుడు, ఇక సెలవంటూ వెళ్లిపోయారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రతన్ టాటా మరణవార్త తెలిసిన వెంటనే బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వెళ్లారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.సోమవారం రతన్ టాటా ఆస్పత్రికి వెళ్లడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, ఐసీయూలో చేరారని వార్తలొచ్చాయి. వాటిపై స్పందించిన ఆయన.. తన ఆరోగ్యం బాగానే ఉందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. కేవలం వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వెళ్లినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన రెండ్రోజులకే ఆయన దివంగతులయ్యారు.1937 డిసెంబర్ 28న ముంబయిలో నావల్ టాటా- సోనీ టాటా దంపతులకు జన్మించిన రతన్ టాటా.. కార్నెల్ యూనివర్సిటీ నుంచి బీ-ఆర్క్ డిగ్రీ పట్టా పొందారు. 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. తన డిగ్రీ పూర్తి కావడంతో రతన్ టాటా.. 1962లో టాటా గ్రూప్‌లో చేరారు. తొలుత టాటా స్టీల్ సంస్థలో షాప్ ఫ్లోర్‌లో ఉద్యోగిగా పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో, ఎలక్ట్రానిక్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇక 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన.. టాటా గ్రూప్‌నకు నేతృత్వం వహించారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు రతన్ టాటా ఛైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు.





